MRR 69 TV
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 47 | బుధవారం 18 మార్చి 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# దివ్యాంగులు.. విభిన్న ప్రతిభావంతులు

**సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వాళ్లు**

**దివ్యాంగ శక్తి ద్వారా 12.75 లక్షల మందికి ఉచిత బస్సు సౌకర్యం**

**దివ్యాంగులకు పింఛను కింద రూ.6 వేలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఇదే**

**దివ్యాంగ శక్తి పథకం ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు**




**(అంకుశం, అమరావతి, మార్చి 18):**

దివ్యాంగులు విభిన్న ప్రతిభావంతులు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు బుధవారం మంగళగిరిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తో కలిసి దివ్యాంగులకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేలా దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కార్యాలయంలో దివ్యాంగులతో కలిసి భోజనం చేశారు. దివ్యాంగ శక్తి పథకం లబ్దిదారులతో కలిసి మంగళగిరి నుంచి పెనుమాక వరకు సీఎం చంద్రబాబు గారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు, నారా లోకేష్ గారు ప్రయాణించారు. దారి పొడుగునా నేతలకు ప్రజలు హర్షాతిరేకాలతో ఎదురేగి వచ్చారు. ప్రజలకు, మూడు పార్టీల కార్యకర్తలకు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారా లోకేష్ అభివాదం చేసుకుంటూ ముందుకు కదిలారు. - మిగతా 2లో



# ముంచుకొస్తున్న ఏఐ సంక్షోభం

- రాజులు పోయినా, రాజ్యాలు పోయినా వారి రాచరిక పోకడలు ఇంకా పోలేదు
- సీఎం రేవంత్ రెడ్డి
- నియంత పోకడలతో బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందన్న సీఎం
- సమయం, సందర్భం లేకుండా నచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆక్షేపణ
- సభ సాంప్రదాయాలను గౌరవించకపోడం తెలంగాణ సంస్కృతికి విరుద్ధమన్న రేవంత్ రెడ్డి
- 'ఎన్నో త్యాగాల ఫలితం మన దేశ స్వాతంత్ర్యం
- కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘపోరాటంతో స్వాతంత్ర్యం వచ్చింది



**హైదరాబాద్**

అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ అభివృద్ధికి విశిష్ఠ ప్రణాళిక అని అన్నారు. ప్రతిపక్షం ధన్యవాదాలు తెలుపుతుందని ఆశించామని, హుందాగా ప్రవర్తించకుండా అహంకారం ప్రదర్శించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘపోరాటంతో స్వాతంత్ర్యం వచ్చింది. పేదవాడికి బ్యాంకింగ్ రంగాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది ఇందిరా గాంధీ. నెహ్రూ కట్టిన ప్రాజెక్టులను మనం గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తు ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. బీఆర్ఎస్ ఇంకా అహంకార ధోరణి మార్చుకోలేదు. రాజులు పోయినా, రాజ్యాలు పోయినా రాచరిక పోకడలు పోలేదని బీఆర్ఎస్ పార్టీ తీరుపై సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలతో - మిగతా 3లో

# పేద ప్రజలకు ఇళ్లు ఇవ్వడమే లక్ష్యం



**హైదరాబాద్**

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టంచేశారు. శాసన మండలిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, మంజూరు సమస్యలపై ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి, మధుసూధనాచారి ప్రశ్నలు అడిగారు. టాటా ఏస్ లాంటి కిరాయి వాహనం నడుపుకుంటే ఫోర్ వీల్స్ వాహనం కింద లెక్కేసి ఇందిరమ్మ పథకానికి అనర్హుడని చెబుతున్నారని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే బేస్‌మెంట్లు కట్టుకున్న ఇళ్లను అనుమతించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్నికల హామీ కాదని, ప్రజా పాలనలో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటివరకు 3,24,593 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఏడాదికి 4 లక్షల 50 వేల చొప్పున నిర్మిస్తాం అని చెప్పిందని, మరి ఆ విధంగా ఆ హామీ అమలు కావడం లేదని మండలిలో ప్రతిపక్ష నేత మధుసూధనాచారి అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చెప్పిన విధంగా దానికి బడ్జెట్ - మిగతా 3లో

# గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్‌గా రాయలసీమ



**రూ. 30 కోట్లు కేటాయింపు**

**ఏయే పంటలు వేయాలో వివరించనున్న నిపుణులు**

**'సీమ'ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదే**

**సీమ ప్రాజెక్టులపై చర్చకు రావాలని వైసీపీ నేతలకు మంత్రి సవిత సవాల్**

**(అంకుశం, గోరంట్ల, మార్చి 18):**

రాయలసీమను గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ గా తీర్చిదిద్దనున్నామని, ఇందుకోసం రూ.30 కోట్లు ఖర్చు చేయనున్నట్లు బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో పండ్ల తోటల సాగును పెంచి, ఉద్యానవన రైతులకు అంతర్జాతీయ మార్కెట్ సౌకర్యాలను కల్పించి ఆర్థిక అభివద్ధి - మిగతా 2లో



# జర్నలిస్టులకు ఉచిత కంటి వైద్య శిబిరం

**వచ్చే వారం అనంతపురం ప్రెస్ క్లబ్.. కంటి ఆపరేషన్లు ఉచితం**

**శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ సౌజన్యంతో కార్యక్రమం**


**ఈనెల 22వ తేదీ లోపుఅనంతపురం సత్య సాయి జిల్లా ల లోనిజర్నలిస్టులందరూ పేర్లు నమోదు చేసుకోండి**

**మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్**

**అంకుశం ప్రతినిధి అనంతపురం మార్చి 18**

సత్య సాయి, అనంతపురం జిల్లాలోని ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ కంటి ఆరోగ్యం కొరకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ గారి సౌజన్యము సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఈ నెల 17 వ తారీకున జరగాల్సిన కంటి ఉచిత వైద్య శిబిరం వచ్చేవారంకు వాయిదా వేయడం జరిగిందని కొంతమంది సీనియర్ జర్నలిస్టులు విజ్ఞప్తి మేరకు వాయిదా - మిగతా 2లో

APWJU
ANDHRA PRADESH WORIKING JOURNLIST UNION



# జయప్రకాష్ నారాయణ స్కూల్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పూల నాగరాజు

## - ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవ అభినందనీయమన్న పూల నాగరాజు

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 18:** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సరిగా లేకపోతే ఏజెన్సీల మార్పు తప్పదని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. బుధవారం అనంతపురం నగరంలోని జయప్రకాష్ నారాయణ మున్సిపల్ పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజుతో పాటు ఇతర నాయకులు కూడా పాల్గొన్నారు. పాఠశాలలో కాంపౌండ్ వాల్ దగ్గర నుంచి మొత్తం అన్ని అంశాలు పరిశీలించారు. విద్యార్థులనడిగి అక్కడ సౌకర్యాలు గురించి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం ఎలా ఉందన్నది రుచి చూశారు. కొన్నిసార్లు భోజనం సరిగా లేదని.. విద్యార్థులు ఫిర్యాదులు చేశారు. దీంతో ఎమ్మెల్యే ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వస్తే ఏజెన్సీలు మార్చివేయాలని ఆదేశించారు. ప్రతిరోజు ప్రధానోపాధ్యాయుడు భోజనం ఎలా ఉందనేది రూచి చూసి అందులో ఏమైనా పొరపాట్లు ఉంటే ఎంఈఓ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంఈఓ కూడా ప్రతి వారం రెండు మూడు పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేయాలన్నారు. ఇక నుంచి తాను కూడా ప్రతి వారం ఎక్కడో ఒకచోట ఆకస్మిక తనిఖీలు ఉంటాయని చేస్తానని చెప్పారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చాక.. విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16వేల



ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తూ.. మెగా డీఎస్సీని విడుదల చేశారన్నారు. గత ఐదేళ్లలో ఒక ఉపాధ్యాయ పోస్ట్ కూడా భర్తీ చేయలేదని విమర్శలు చేశారు. ఇప్పుడు మరో డీఎస్సీ ద్వారా 3500 పోస్టులను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం భోజనానికి గతంలో దొడ్డు బియ్యం ఉండేదని.. ఇప్పుడు సన్న బియ్యం తీసుకొచ్చారన్నారు. అమ్మఒడి పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ 15వేలు ఇస్తామని చెప్పి జగన్ రెడ్డి మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 67లక్షల మంది పిల్లలకు పదివేల చొప్పున 10 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. ఈ బడ్జెట్ లో కూడా 38 వేల కోట్ల రూపాయలు విద్యాశాఖకు ఖర్చు చేసిందన్నారు. జగన్మోహన్ రెడ్డి పిల్లలకు ఇచ్చే బ్యాగులపై కూడా తన ఫోటోలు వేయించుకున్నారన్నారు. ఆ స్థానంలో మంత్రి నారా లోకేష్ సర్వేపల్లి రాధాకృష్ణ ఫోటో వేయించారన్నారు. అలాగే పుస్తకాల్లో జగన్ తనతో పాటు తన తండ్రి, తాత చరిత్రను రాసుకుంటూ నాలుగు పేజీలు వృథా చేశారన్నారు. వీటన్నింటినీ తొలగించి మంత్రి నారా లోకేష్ 1000 కోట్లు మిగిల్చారన్నారు. ప్రభుత్వం ఇన్ని చేస్తున్నప్పుడు ఎక్కడైనా పొరపాట్లు జరిగితే.. ఖచ్చితంగా చర్యలు కూడా తీసుకుంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. మరోవైపు ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు ఈ ఆకస్మిక తనిఖీలు చేసినట్టు చెప్పారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఎంతో ఓపిగ్గా పిల్లలతో చాలా సేపు మాట్లాడి వాస్తవ పరిస్థితి తెలుసుకున్నారన్నారు. ఆయన చొరవ అభినందనీయమన్నారు. ఈరోజు ఏపీలో విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పుల పట్ల దేశంలోనే అన్ని రాష్ట్రాలు ఇటు వైపు చూస్తున్నాయన్నారు. ఒక విజనరీ నాయకత్వంలో పని చేయడం గర్వంగా ఉందని నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటస్వామి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మొద్దిన్, టిడిపి నగర కార్యదర్శి సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి తాజుద్దీన్, మీడియా కో ఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, మాజీ కార్పొరేటర్ సరళ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది

**- పుట్టపర్తి దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రారంభంచిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**

**అంకుశం న్యూస్ పుట్టపర్తి మార్చి 18 :**రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ప్రభుత్వం దివ్యాంగుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి అన్నారు. బుధవారం పుట్టపర్తిలో ఏపీఎస్ఆర్టీసీ బస్ స్టాండ్ నందు దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ , స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మరియు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు సామాజికంగా, ఆర్థికంగా ఎదిగేందుకు ఈ రవాణా సౌకర్యం ఎంతో దోహదపడుతుందన్నారు. నియోజకవర్గంలోని దివ్యాంగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రానున్న రోజుల్లో దివ్యాంగుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.దివ్యాంగుల సాధికారతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా "దివ్యాంగ్ శక్తీ" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ మరియు పుట్టపర్తి





ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ సర్వీసు సీట్ నెంబర్ 31లో జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి సీటు నెంబర్ 16 లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆర్టీసీ సీటు నెంబర్ 27 లో దివ్యాంగులతో కలసి పుట్టపర్తి నుంచి కర్ణాటక నాగేపల్లి ,బుక్కపట్నం మీదుగా కొత్త చెరువు మీదుగా పుట్టపర్తి కి ప్రయాణించారు. బస్సులో ఉన్న దివ్యాంగుల తో కలిసి జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే,మాజీ మంత్రి ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలు, అవసరాలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో బలహీన వర్గం కాదని, వారికి సరైన అవకాశాలు కల్పిస్తే వారు అసాధారణ ప్రతిభ కనబరచగలరని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిగా వినియోగించుకుని, విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని సూచించారు. దివ్యాంగులకు ఆత్మవిశ్వాసం పెంపొందించడం, స్వయం ఆధారిత జీవనానికి మార్గం చూపించడం సమాజ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏపీఎస్ఆర్టీసీ డీఎం మధుసూధన్,పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, డీఆర్డీఏ పీడీ నరసయ్య,తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు .

# రూ.1000 ఈపీఎఫ్ పెన్షన్ ఒక జోక్

ఉద్యోగ భవిష్య నిధి (ఈపీఎఫ్) కనీస పెన్షన్ ఇప్పటికీ రూ.1000 మాత్రమే ఉండటం ఒక జోక్ లాంటిదని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తప్పకుండా తగిన చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేసింది. పెరిగిన ధరల దృష్ట్యా ఈపీఎఫ్ కనీస పెన్షన్ సరిపోదని, దీన్ని గౌరవప్రదమైన స్థాయికి పెంచాలని ఓ పార్లమెంటరీ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు 12 ఏళ్ల మోదీ పాలనలో చాలా సామాజిక భద్రతా పథకాలను క్రమంగా బలహీనపర్చడం లేదా ఉద్దేశపూర్వకంగా విస్మరించడం జరిగిందని ఆయన ఆరోపించారు. ద్రవ్యోల్బణం పెరుగుతూపోతున్నా, ఈపీఎఫ్ కనీస పెన్షన్‌ను ఇప్పటిదాకా అస్సలు పెంచలేదన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా హిందీలో ట్వీట్ చేశారు.

### భారీ ద్రవ్యోల్బణంలో, అతి తక్కువ పెన్షన్

"ఎంప్లాయిస్ పెన్షన్ స్కీం - 1995 ప్రకారం ఇప్పుడున్న కనీస నెలవారీ పెన్షన్ రూ.1000పై వెంటనే సమీక్ష నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి పార్లమెంటరీ కమిటీ సిఫారసు చేసింది. కేవలం వెయ్యి రూపాయల కనీస పెన్షన్ నేటి అవసరాలను తీర్చలేదని కమిటీ నివేదించింది. నేటి జీవన వ్యయాలకు తగిన విధంగా, పెన్షనర్ల గౌరవప్రదమైన జీవితానికి ఉపయోగపడే స్థాయికి కనీస పెన్షన్‌ను పెంచాలని ఆ కమిటీ ప్రభుత్వానికి సూచించింది. కనీస పెన్షన్ ఇంత తక్కువగా ఉండటం వృద్ధులు, ఆర్థికంగా బలహీనులైన పెన్షనర్లను నేరుగా ప్రభావితం చేసింది. కేంద్ర ప్రభుత్వం తప్పుడు విధానాల వల్ల ఇప్పుడు ద్రవ్యోల్బణం తీవ్రస్థాయులకు పెరిగిపోయింది. ఆరోగ్యసంరక్షణ వ్యయాలు కూడా చుక్కలను అంటాయి. నిత్యావసరాల ధరలు రాకెట్ వేగంతో పెరుగుతున్నాయి. ఇటువంటి తరుణంలో ఈపీఎఫ్ కనీస



పెన్షన్ రూ.1000 మాత్రమే ఉండటం ఒక జోక్ లాంటిది" అని ట్వీట్‌లో జైరాం రమేశ్ పేర్కొన్నారు.

మోదీ సరకార కే పిఛలే లగభగ 12 సాల కే కార్యకాల మేం సామాజిక సురక్షా కీ కఈ యోజనాఏం ధీరే-ధీరే కమజోర హోతీ చలీ గఈ హైం, యా ఉన్హేం జానబూఝకర కమజోర కర దియా గయా హై।

పేంశన జైసీ బునియాదీ సువిధా భీ లంబే సమయ సే బఢ?తీ మహంగాఈ కే బావజూద లగభగ జస కీ తస బనీ హుఈ హై।

ఈ నివేదికతోనైనా ప్రభుత్వం చర్యలను చేపట్టాలి

"ఈపీఎఫ్ కనీస పెన్షన్ అంశం అనేది సామాజిక భద్రత, కోట్లాది మంది రిటైర్డ్ కార్మికులు, ఉద్యోగుల గౌరవప్రదమైన జీవితాలతో ముడిపడినది. కార్మికులు, టెక్స్‌టైల్స్, స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఒక బీజేపీ లోక్‌సభ ఎంపీ సారథ్యంలో ఏర్పాటైన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ రూపొందించిన ఈ నివేదిక ఆధారంగానైనా ప్రభుత్వం చర్యలను చేపట్టాలి. ఇప్పటికైనా సర్కారు మేల్కొనాలి. కనీస పెన్షన్ పెంపు దిశగా అడుగులు వేయాలి" అని జైరాం రమేశ్ డిమాండ్ చేశారు.

కార్మిక సంఘాల డిమాండ్ : పార్లమెంటరీ కమిటీ అధ్యయనం

కార్మికులు, టెక్స్‌టైల్స్, స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఏర్పాటైన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ గ్రాంట్ల డిమాండ్లపై 15వ నివేదికను ఇటీవలే కేంద్ర ప్రభుత్వానికి అందించింది. ప్రస్తుతం రూ.1000గా ఉన్న ఈపీఎఫ్ కనీస పెన్షన్‌పై వెంటనే సమీక్ష నిర్వహించాలని సర్కారుకు సిఫారసు చేసింది. ఈపీఎఫ్ కనీస నెలవారీ పెన్షన్‌ను రూ.7,500కు పెంచాలని కార్మిక, ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈమేరకు డిమాండ్‌తో మార్చి 9న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మూడు రోజులు నిరసన తెలిపాయి. ఏళ్లు గడిచినా, జీవన వ్యయాలు, నిత్యావసరాల ధరలు భారీగా పెరిగినా కనీస పెన్షన్‌ను అందుకు అనుగుణంగా పెంచకపోవడాన్ని కార్మిక, ఉద్యోగ సంఘాలు తప్పుపడుతున్నాయి. దీనిపై ఈ సంఘాలు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పెద్దసంఖ్యలో వినతిపత్రాలను సమర్పించాయి. దేశంలో అత్యధిక సంఖ్యలో ఉన్న వృద్ధులు, నిరుపేద వర్గాల పెన్షనర్ల ప్రయోజనాల పరిరక్షణ కోసం ఈపీఎఫ్ కనీస నెలవారీ పెన్షన్‌ను పెంచాలని కోరాయి. ఇదే అంశంపై కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ కూడా పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి తన వాదనను వినిపించింది. ప్రస్తుతం ఈపీఎఫ్ పరిధిలో ఉన్న సభ్యులందరికీ 1.16 శాతం చొప్పున కంట్రిబ్యూషన్‌ను అందిస్తున్నామని కార్మిక శాఖ తెలిపింది. దీంతోపాటు ప్రతినెలా రూ.1000 కనీస పెన్షన్ చెల్లింపునకు నిధులనూ ప్రభుత్వమే సమకూరుస్తోందని పేర్కొంది. అయినప్పటికీ కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం పక్షానే పార్లమెంటరీ కమిటీ సిఫారసులు చేసింది. నెలవారీ కనీస పెన్షన్‌ను పెంచాలని కోరింది.

## జర్నలిస్టులకు ఉచిత కంటి వైద్య శిబిరం

-మొదటిపేజీ తరువాయి

వేయడం జరిగిందిజర్నలిస్టు మిత్రులందరికీ గమనించగలరనిఅనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు వర్కింగ్ జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షల అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు వచ్చేవారం తేదీని మరలా ప్రకటించడం జరుగుతుందని అనంతపురం ప్రెస్ క్లబ్లో కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు కంటి పరీక్షలు చేసుకోవాలన్న వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మచ్చ తెలిపారువర్కింగ్ జర్నలిస్టుల తో పాటు వారి తల్లిదండ్రులు వారి పిల్లలు కూడా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. అవసరమైతే కంటి అద్దాలు కంటి ఆపరేషన్లు సైతం ఉచితంగా చేయడం జరుగుతుందని జిల్లాలోని ప్రతి ఒక్క జర్నలిస్టు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు ఇటీవల కాలంలో జర్నలిస్టులు ఎక్కువగా కంప్యూటర్లు చూడడం వల్ల డెస్క్ జర్నలిస్టులు జర్నలిస్టులు అందరూ కంటి సమస్యలు బాధపడుతున్నారని వాటిని పరిష్కరించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామని మచ్చ వివరించారు సత్య సాయి అనంతపురం జిల్లాలోనిఉమ్మడిఅనంతపురం జిల్లాలోని ధర్మవరం కదిరి పుట్టపర్తి పెనుకొండ మడకశిర రాప్తాడు సింగనమల కళ్యాణదుర్గం రాయదుర్గం తాడిపత్రి గుత్తి గుంతకల్ పామిడి అన్ని మండలాల్లో ఉన్నటువంటి జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు అందరూ ఈ ఉచిత కంటి పరీక్షల్లో పాల్గొనవచ్చునని మచ్చ రామలింగారెడ్డి అన్నారు

ఉచిత కంటి పరీక్షలు చేసుకోవాలని ఆసక్తి ఉన్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఈనెల 22తొమ్మిదవ తారీకు లోపు వారి పేర్లను నమోదు చేసుకోవాలని మచ్చ రామలింగారెడ్డి అన్నారు

జిల్లాలోని రెండు జిల్లాల అనంత సత్యసాయి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సీనియర్ జర్నలిస్టులు డెస్క్ జర్నలిస్టులు చిన్న పత్రికలు, ఫోటోగ్రాఫర్లు, కెమెరామెన్లు, యూట్యూబ్ జర్నలిస్టులు , అన్ని వర్గాల వర్కింగ్ జర్నలిస్టులు వారి పేర్లను నమోదు చేసుకుని వచ్చునని అన్నారు ఆసక్తి కలవారు ఈనెల22 తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు వారి ఆధార్ కార్డు మీడియా కార్డు జిరాక్స్ కాపీలతో కుటుంబ సభ్యుల వివరాలతోఅనంతపురం నగరంలోని అంకుశం పత్రిక కార్యాలయం నందు అందజేసి వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు

రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది జర్నలిస్టు మిత్రులందరికీ సహకరించగలరు

రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన అడ్రస్

మచ్చా రామలింగారెడ్డి

రాష్ట్ర అధ్యక్షులు ఎడిటర్ అంకుశం పత్రిక

98491521497386958666

షాకీర్ అధ్యక్షులు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్

సెల్ ఫోన్ నెంబర్8074586699

విజయ రాజు కార్యదర్శి జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ

కోడిమి జర్నలిస్ట్ కాలనీ అనంతపురం సెల్ నెంబర్ 9490062555

## దివ్యాంగులు.. విభిన్న ప్రతిభావంతులు

-మొదటిపేజీ తరువాయి

మంగళగిరి బస్ స్టాండులోనూ... ఆ తర్వాత ప్రయాణంలోనూ దివ్యాంగులతో ముగ్గురు నేతలు ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 21 నెలల్లో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది.

ఇవాళ ప్రారంభించిన ఈ దివ్యాంగ శక్తి పథకం నాకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తోంది. నేను, పవన్ కళ్యాణ్, లోకేష్ కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి మీతో ప్రయాణించటం నాకు సంతృప్తిని ఇచ్చింది. దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వాళ్లు. గతంలో చేయూత కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశాం. ట్రైసైకిళ్లతో పాటు మీ ఆత్మవిశ్వాసం నింపడానికి టూ వీలర్లు అందించాం. దివ్యాంగులకు పింఛను కింద రూ.6 వేలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఇదే. రూ.500 ఉండే దివ్యాంగుల పెన్షన్ ను రూ.6 వేలకు పెంచి ఇస్తున్నాం. తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే వారికి రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. రూ.33 వేలు ఏటా పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నాం. ఇప్పుడు బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. ఎలాంటి ఖర్చు లేకుండా 5 రకాల బస్సుల్లో దివ్యాంగులు ఇక ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. పనులకు, అవసరాలకు ఖర్చు లేకుండా ప్రయాణం చేయవచ్చు. నెలకు రూ.2 వేల దాకా మీ అందరికీ ఆదా అయ్యే అవకాశం ఉంది. మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి పనిచేస్తోంది మేమే. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని ఆలోచనలు చేస్తాం.

దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత బాగా జరుపుకోండి. అందరికీ ఉగాది శుభాకాంక్షలు. దివ్యాంగ శక్తి ద్వారా 12.75 లక్షల మందికి ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నాం. ఎంత ఖర్చు చేస్తున్నామన్నది ముఖ్యం కాదు. దివ్యాంగులకు గౌరవాన్ని పెంచేందుకు ఈ పథకం అమలు చేస్తున్నాం. పథకంపై మీ అందరి స్పందన మాకు మరింత ఉత్సాహాన్ని, సంతోషాన్ని ఇస్తోంది. కూటమి అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమే. ఎక్కువ సమస్యలు ఎదుర్కొనే దివ్యాంగులకు అండగా నిలబడాలనే కూటమి పనిచేస్తోంది. మహిళల కోసం స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ 52 కోట్ల ప్రయాణాలు జరిగాయి. నేడు దివ్యాంగ శక్తితో లక్షల మందికి మేలు జరుగుతుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్‌గా రాయలసీమ

-మొదటిపేజీ తరువాయి

సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వ్యవసాయాన్ని లాభసాటి మార్చాలన్న లక్ష్యంతోనే రైతన్న మీ కోసం కార్య క్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. గోరంట్ల మండలం పాలసముద్రంలో రైతన్న మీకోసం కార్యక్రమానికి మంత్రి సవిత బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారులతో మంత్రి సవిత రైతుల ఇళ్లకు వెళ్లి, ఏయే పంటలు వేస్తే డిమాండ్ ఉంటుందో వివరించారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడుతూ.. గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్‌తో రాయలసీమ రూపురేఖలే మారిపోనున్నాయని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రైతులకు ఏటా రూ.20 వేల చొప్పున్న 2025--26 సంవత్సరానికి సంబంధించి రూ.8,985.41 కోట్లు జమ చేశామన్నారు. జిల్లాల్లో 2.65 లక్షల మంది రైతులకు రూ.360 కోట్లు జమ చేశామన్నారు. పెనుకొండ నియోజక వర్గంలో 45 వేల మందికి రూ.58 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. సీఎం చంద్రబాబు రైతు పక్షపాతి అని కొనియాడారు. వ్యవసాయం లాభసాటిగా ఉండాలన్న ఉద్దేశంతో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మార్కెట్ లో డిమాండ్ అనుగుణంగా రైతులు పంట సాగు చేసేలా చైతన్యపరచడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. వ్యవసాయాధికారులు, నిపుణులు ఏయే పంటలు సాగు చేయాలి... ఏ మోతాదులో ఎరువులు వినియోగించాలి...? అనే వివరాలను రైతులకు వారు వివరిస్తారని మంత్రి సవిత తెలిపారు. రాయలసీమను రతనాల సీమగా మార్చాలని అన్న ఎన్టీఆర్ సంకల్పించారని మంత్రి సవిత తెలిపారు. ఆయన స్ఫూర్తి తో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు... సీమకు తాగు, సాగునీరందించడానికి విశేష కషి చేస్తున్నారన్నారు.రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు 2014--19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం రూ.12,441 కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.2,011 కోట్లుమ మాత్రమే ఖర్చుచేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 21 నెలల కాలంలో రూ.6,800 కోట్లు వెచ్చించామన్నారు. రాయలసీమలో సాగు, తాగునీటి కల్పన ఏ ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టిందో చర్చకు రావాలని జగన్ కు, వైసీపీ నాయకులకు మంత్రి సవిత సవాల్ విసిరారు.

# అనంతలో దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం





- ఆర్టీసీ బస్టాండ్ నుంచి తన కార్యాలయం వరకు దివ్యాంగులతో ప్రయాణం
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రావణి, పూల నాగరాజు, కలెక్టర్ ఓ.ఆనంద్

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 18:** దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం సందర్భంగా దివ్యాంగులకు తన కార్యాలయంలో ఆత్మీయ విందు ఏర్పాటు చేసి.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అందరి దృష్టిని ఆకర్షించారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ.. తాజాగా తీసుకొచ్చిన దివ్యాంగ శక్తి పథకం అనంతపురంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దగ్గుపాటి, బండారు శ్రావణి, ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఆర్టీసీ ఆర్ఎం, డీఎంతోపాటు ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. దివ్యాంగులు ప్రయాణించే బస్సును జెండా ఊపి ఎమ్మెల్యేలు, కలెక్టర్ ప్రారంభించారు. అలాగే వారంతా దివ్యాంగులతో ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. ఈ పథకం వలన ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయి.. గతంలో పరిస్థితి ఎలా ఉండేదన్న అంశాల గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి తెలుసుకున్నారు. దివ్యాంగుల బస్సులు నేరుగా ఎమ్మెల్యే దగ్గుపాటి కార్యాలయం వరకు వెళ్లాయి. అక్కడ ఎమ్మెల్యే తన కార్యాలయంలో వారిందరికి ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. దివ్యాంగులను సాదరంగా ఆహ్వానించి.. స్వయంగా భోజనం వడ్డించారు. వారితోనే కలిసి ఎమ్మెల్యేతో పాటు ఛైర్మన్ పూల నాగరాజు భోజనం చేశారు. తమ పట్ల చూపుతున్న చొరవకి దివ్యాంగులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ లో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే 45 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. దివ్యాంగులను అన్ని విధాలుగా ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో వారికి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. .

# చంద్రన్న పాలనలో దివ్యాంగుల సంక్షేమం

- రూ.3వేలు పింఛన్ పెంచాం.. ఇప్పుడు ఉచిత ప్రయాణంలి
- దివ్యాంగుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇది
- దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత
- ధర్మవరంలో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన సునీత
- బస్సుల్లో దివ్యాంగులకు సహకరించాలన్న ఎమ్మెల్యే సునీత




**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 18 :** సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని చంద్రబాబు దివ్యాంగుల పక్షపాతిగా మారారని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత అన్నారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగాకూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివ్యాంగులకు 3వేల రూపాయలు పింఛన్ పెంచిందని.. ఇప్పుడు అదే దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో జరిగిన దివ్యాంగ శక్తి పథకం ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ధర్మవరం ఆర్టీసీ డిపో ఆవరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, ఆర్టీసీ అధికారులు, దివ్యాంగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. జెండా ఊపి దివ్యాంగులు ప్రయాణించే బస్సును ఎమ్మెల్యే సునీత ప్రారభించారు. అనంతరం వారితో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. జీరో ఫేర్ టికెట్ ను వారికి అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు ఎందులోనూ తక్కువ కాదు.. వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. వారికి ప్రభుత్వ సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. దివ్యాంగులను మొదటి నుంచి ప్రోత్సహిస్తున్నది ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనన్నారు. కూటమి ప్రభుత్వం రాక ముందు అందరికీ ఇస్తున్నట్టుగానే దివ్యాంగులకు కూడా 3వేల రూపాయలు మాత్రమే పెన్షన్ ఇచ్చేవారన్నారు. కానీ ప్రభుత్వం రాగానే దివ్యాంగుల స్థితిగతుల్లో మార్పు తేవాలని.. వారికి ఆర్థిక చేయూతనందిచాలని.. పింఛన్ ను 6వేలు చేశారన్నారు. గతంలో 50శాతం మాత్రమే ఆర్టీసీ బస్సుల్లో రాయితీ ఉండేదన్నారు. ఇప్పుడు దివ్యాంగులకు పూర్తిగా ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారన్నారు. 100శాతం వికలత్వం ఉన్న వారికి సహాయంగా వచ్చే వారికి కూడా టికెట్ లో 50శాతం రాయితీ ఇస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో 11లక్షల మందికి దీని ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. దివ్యాంగులకు ద్విచక్రవాహనాలు కూడా అందిస్తున్నామని చెప్పారు. అవసరమైన వారు దరఖాస్తు చేసుకుంటే ప్రధాన్యత వారిగా దీనిని అందిస్తారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేటప్పుడు వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దివ్యాంగులకు సీట్లు ఇచ్చి తోటి ప్రయాణీకులు కూడా సహకరించాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు....

## ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించాలి...

- డిఆర్ఓ మాలోల



**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 18:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం జిల్లా స్థాయిలో ఉగాది వేడుకలను నిర్వహించాలని ఆదేశించిందని, ఈ నేపథ్యంలో కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో రేపటి రోజున గురువారం ఉదయం 9:30 గంటల నుండి 11.00 గంటల వరకు కార్యక్రమాల ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మాలోల ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో వివిధ శాఖల అధికారులతో కార్యక్రమ నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం డిఆర్ఓ మాట్లాడుతూ నూతన తెలుగు సంవత్సర ఉగాది కార్యక్రమంలో భాగంగా వేద పండితుల ఆధ్వర్యంలో తొలుత ప్రార్థన, అనంతరం కొంతసేపు భక్తి గీతాల గేయాలపన, అలాగే పంచాంగ శ్రవణం, సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు జరుగుతాయన్నారు. "శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకలను" సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా టూరిజం శాఖ అధికారి జయ కుమార్, దేవాదాయ శాఖ అధికారి మల్లికార్జున ప్రసాద్, ఉద్యాన శాఖ అధికారి పద్మలత,జిల్లా సమాచార మరియు పౌరసంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, విద్యాశాఖ ఏడి శ్రీనివాసులు, పురావస్తు శాఖ అధికారి స్వామి నాయక్, ఆన్ సెట్ మేనేజర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యం గా వున్న గణేష్ ని పరామర్శించిన కేతిరెడ్డి



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 18:** 18-03-2026 ధర్మవరం మండలం నాగూలూరు గ్రామానికి చెందిన గెంతిమేరి శంకర గారి కుమారుడు గణేష్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి నివాసానికి ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి పరామర్శించారు.తాను అండగా వున్నానని భరోసా నిచ్చారు.ఆయన వెంటc జిల్లా వై సి పి అధికార ప్రతినిధి గుర్రం శ్రీ నివాస రెడ్డి తదితరులు వున్నారు.

# బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి

## సాకేనరేష్ డిమాండ్



**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి :18 :** బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ధర్మవరం లో సత్యసాయి జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక పెన్షనర్స్ భవన్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాకేనరేష్ హాజరై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావొస్తున్న బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని బీసీ కార్పొరేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేసిందని బీసీల రక్షణ చట్టం అమలు చేయలేదని, బీసీ కులాలకు ఫెడరేషన్లు ఏర్పాటు చేసి పవర్స్ లేని పదవులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు అంతే కాకుండా చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యోగులకు ప్రమోషన్లు, రిజర్వేషన్లు కల్పించాలని, జనగననతో పాటు బీసీల కులగనన చేయాలని డిమాండ్ చేశారు, కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేష్, ట్రెజరర్ కిషోర్, జిల్లా అధ్యక్షుడు మేకల రామాంజినేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, మురళి, గంగాద్రి, నారాయణస్వామి, వెంకటేశు, రంగస్వామి, కామన్న, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉగాది మరియు రంజాన్ పర్వదినాల శుభాకాంక్షలు

-- జిల్లా ఎస్పీ పి.జగదీష్

నూతన తెలుగు సంవత్సరాదిలో అన్నీ శుభాలు జరగాలి.

..అల్లాహ్ దీవెనలతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో జీవించాలని జిల్లా ఎస్పీ జగదీష్ఆకాంక్ష



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం మార్చి 18:** అనంతపురం జిల్లా ప్రజలకు ఎస్పీ పి.జగదీష్ ఉగాది మరియు రంజాన్ పండుగలు పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన పరాభవ నామ తెలుగు సంవత్సరాదిలో జిల్లా ప్రజలకు అన్నీ శుభాలు జరగాలని... ప్రతీ ఒక్కరూ ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో ప్రశాంత జీవనం గడపాలని ఆకాంక్షించారు. తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదుల సమ్మేళనమే ఉగాది పచ్చడి అని... సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని స్వీకరిస్తూ ఇంటిల్లిపాది ఉగాది పండుగను సంప్రదాయబద్ధంగా, సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసమన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరసోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్ఠగా అల్లాహ్ ను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగించడం ముదావహమని... అల్లాహ్ రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ, బీద, ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తూ సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు.

## అరవ జయపాల్ కు ఉగాది సత్కారం :



**అంకుశం న్యూస్ తిరుపతి, మార్చి 18 :** శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకల సందర్భంగా ప్రజా కళావేదిక చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ అరవ జయపాల్ కు బుధవారం నెల్లూరులో ఘన సత్కారం జరిగింది. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ అధ్యక్షతన ద్విశతాధిక జాతీయ కవిసమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్వేపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరై మాట్లాడారు. అనంతరం జరిగిన కవిసమ్మేళనంలో అరవ జయపాల్ చేసిన స్వీయ కవితాగానం ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా జయపాల్ ను ఘనంగా సత్కరించారు. తొలుత అందరికీ షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని అందజేశారు. వెంకటాచలంలోని దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయభవన్ ప్రాంగణం కవుల సందడితో కిటకిటలాడింది. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం పరిశోధకులు డా. నూనావత్ రాంబాబు, డా. కొల్లేటి రవిబాబు, డా. సోమరాజుపల్లి మమత, డా. టి.ఎస్. వెంకటేష్, డా. బడిగె ఉమేష్, డా. పోచంబావి గోపికృష్ణ, డా. ఈతకోట ఈశ్వరరావు, డా. పి. నరసింహం, డా. కె. గౌరీశ్వరరావు, డా. పి. లోకేశ్వరి, డా. ఆర్. బాలసుబ్రమణ్యం, డా. కనియంపాటి రామకృష్ణ, డా. సుభాషిణి, డా. గాయత్రీదేవి తదితరులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## పాలసముద్రం చెరువు పునరుద్ధరణ పనులకు భూమి పూజ చేసిన మంత్రి సవితమ్మ మరియు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**అంకుశం న్యూస్ పెనుగొండ మార్చి 18:** గోరంట్ల మండలంలోని పాలసముద్రం పంచాయతీ కేంద్రంలో వాటర్‌షెడ్ నిధులతో 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న చెరువు పునరుద్ధరణ మరియు సుందరీకరణ పనులకు రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్. సవితమ్మ మరియు జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుందరీకరణలో భాగంగా చెరువు వద్ద కింది వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు:సోలార్ లైట్లు (Solar lights)చిల్డ్రన్స్ పార్క్ (Childrenµs park)ఓపెన్ ఎయిర్ జిమ్ (Open air gym) RCC బెంచీలు, వాకింగ్ ట్రాక్ నిర్మాణం కార్యక్రమంలో PD విజయ ప్రసాద్, DWMA PD రమణారెడ్డి, ఇరిగేషన్ DE, సెరికల్చర్ JD అమితా శోభారాణి, APD శివనంద నాయక్, AE లక్ష్మీనారాయణ, కమలాబాయి, మధుసూదన్ నాయక్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**కనిగిరి మార్చి 18 అంకుశం న్యూస్:**కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతు పరాభవ నామ సంవత్సరం తెలుగు క్యాలెండర్ లోని 60 సంవత్సరాల చక్రంలో 40వ సంవత్సరం. పరాభవం అంటే సాధారణంగా ఓటమి లేదా అవమానం అని అర్థం వచ్చినప్పటికీ ఆధ్యాత్మికంగా అహంకారాన్ని జయించడం లోపాలను సరిదిద్దుకోవడం మరియు ఆత్మ పరిశీలన ద్వారా ఉన్నత స్థితికి సూచిస్తుందని, మనలోని అహంకారం, స్వార్థం వంటి వాటి వదిలి మంచి మార్గంలో నడవాలని ప్రకృతి ఇచ్చే ఒక అవకాశం అని, సవాళ్లను ఎదుర్కొని లోపాలను గుర్తించి అధిగమించే కాలం అని, సమయంలో అహంకారాన్ని వదిలి ఆత్మోన్నతికి ప్రయత్నించాలని, ఈ సంవత్సరానికి రాజుగా గురువు, సైన్యాధిపతిగా కేతువు ఉంటారని, పరాభవ అంటే భయపడాల్సిన అవసరం లేదని ఇది మనల్ని మనం సరిదిద్దుకొనే కాలమని పండితులు స్పష్టం చేస్తున్నారని దారపనేని పేర్కొన్నారు.

## అనంతపురం నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ బాధ్యతలు స్వీకరణ



**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 18 :** అనంతపురం నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన G.O. నెం. 284, తేదీ 10-03-2026 ప్రకారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ని అనంతపురం నగరపాలక సంస్థకు ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగర పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, పౌరులకు నాణ్యమైన సేవలను అందించడం, కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

## జాయింట్ పట్టాల విభజనతోనే రైతులకు మేలు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 18:** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామ సభకు జిల్లా జాయింట్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వాజ్ హాజరయ్యారు. జాయింట్ పట్టా సబ్ డివిజన్ (గ్రామీ) ప్రక్రియపై నిర్వహించిన ఈ సభలో ఆయన జాయింట్ పట్టాదారులతో నేరుగా చర్చించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు ఉమ్మడి (జాయింట్) పట్టాల వల్ల ఎదుర్కొనే ఇబ్బందులను వివరించారు. భూమి క్రయవిక్రయాల్లో, బ్యాంకు రుణాలు పొందడంలో మరియు ప్రభుత్వ పథకాల అమలులో జాయింట్ పట్టాల వల్ల అనేక సాంకేతిక సమస్యలు వస్తాయని, వ్యక్తిగత పట్టాలు ఉంటేనే పూర్తి హక్కులు ఉంటాయని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ రామసుబ్బయ్య ,జిల్లా సర్వే అధికారి విజయశాంతి , ధర్మవరం తహసీల్దార్ సురేష్,పుట్టపర్తి IOS, DIOS, మండల మరియు గ్రామ సర్వేయర్లు తదితర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే సాగులో లాభాలు: ఏఓ కృష్ణ చైతన్య



**రాప్తాడు అంకుశం న్యూస్ మార్చి 18 :** ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రవేశపెట్టిన ఐదు సూత్రాల పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కృష్ణచైతన్య పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ప్రసన్నాయపల్లి రైతు సేవ కేంద్రం పరిధిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ప్రభుత్వ మద్దతు అనే ఐదు కీలక అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌లో ఎల్నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, రైతులు సాంప్రదాయ పద్ధతులకు స్వస్తి చెప్పి ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని సూచించారు. ముఖ్యంగా ముందస్తు వర్షాభావ పొడి విత్తన సాగు, ఏడాది పొడవునా రైతు చేతిలో డబ్బులు ఉండటం. వంటి ఆధునిక, ప్రకృతి సాగు పద్ధతుల ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. ప్రతి రైతు తప్పనిసరిగా 'రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలని, రబీ ఇ-పంటకు సంబంధించి వెంటనే ఈకేవైసీ పూర్తి చేయాలని కోరారు. అనంతరం రైతులకు భూసార పరీక్షా పత్రాలను పంపిణీ చేస్తూ, రిపోర్టుల ఆధారంగానే ఎరువులు వాడాలని, మితిమీరిన ఎరువుల వాడకంతో పెట్టుబడి పెరిగి భూమి నిస్సారమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఏఈఓలు రంజిత, సుజిత, వీహెచ్ఏ సోనీ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రామగిరి కస్తూరిబా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన పరిటాల సునీత

- పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి
- వ్యవసాయంలో మెలకువలు పాటించకపోతే నష్టాలు తప్పవన్న సునీత
- రామగిరిలో రైతన్న-మీ కోసం కార్యక్రమంలో పాలొన్న ఎమ్మెల్యే సునీత





**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 18:** గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వం విద్య కోసం ఖర్చు చేస్తోందని.. అలాంటి సమయంలో ఫలితాలు కూడా అలానే ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలలో ప్రహరీ గోడ వద్ద నుంచి అన్ని అంశాలు పరిశీలిస్తూ లోపలికి వెళ్లారు. విద్యార్థుల యూనిఫాం, తరగతి గదులు, పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రత, వంట గది, స్టోర్ రూం వంటివి నిశితంగా పరిశీలించారు. అనంతరం ప్రభుత్వం విద్యార్థుల కందిస్తున్న "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" నాణ్యతను చూశారు. భోజనం రుచి చూసి.. పిల్లలకు స్వయంగా తానే వడ్డించారు. అనంతరం వారితోనే కలిసి భోజనం చేశారు. భోజనం ప్రతిరోజు ఇలానే ఉంటుందా.. లేదా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అన్నది ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం పై సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సునీత.. వంటగది, స్టోర్ రూమ్, పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపల్ ఇతర సిబ్బందికి సూచించారు. అదే సమయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాఠశాలలో ఉన్న సమస్యల గురించి చర్చించారు. పాఠశాలలో మంచి నీటి కోసం ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, నీటి కోసం కొత్తగా బోర్ వేయించాలని, విద్యార్థులకు ఆటస్థలం మంజూరు చేయించాలని, ప్రస్తుతం ఉన్న ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని, అలాగే పాఠశాలలోని గదుల గోడలకు రంగులు వేయించాలని కోరారు. కచ్చితంగా వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. నిధులు వచ్చేలా చూస్తామని ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం 1కోటి 25 లక్షల ఎస్.ఎస్.ఏ నిధులతో నిర్మిస్తున్న కస్తూరిబా బాలికల జూనియర్ కళాశాల అదనపు తరగతి గదులను పరిశీలించారు. పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు...

**వ్యవసాయంలో మెలకువలు పాటిస్తేనే లాభాలు.. ఎమ్మెల్యే సునీత**

వ్యవసాయంలో ఎప్పటికప్పుడు పరిస్థితులు తెలుసుకుంటూ మెలకువలు పాటిస్తేనే మంచి దిగుబడులు, లాభాలు ఉంటాయని ఎమ్మెల్యే పరిటాల సునీత రైతులకు సూచించారు. రామగిరి మండల కేంద్రంలో ఆమె రైతన్న-మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి వ్యవసాయానికి సంబంధించిన అవగాహన కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, అలాగే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. ప్రస్తుతం ఏ పంటలు సాగు చేస్తున్నారు.. పంటలు ఏ దశలో ఉన్నాయి.. దిగుబడులు ఎలా ఉన్నాయి.. వ్యవసాయాధికారులు మీకు అందుబాటులో ఉంటున్నారా లేదా వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. గతంలో లాగా మూస పద్ధతిలో వ్యవసాయం చేసి చాలా మంది నష్టపోతున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. ప్రస్తుతం ఏ పంట వేస్తే నీరు సరిపోతుంది.. దిగుబడులు ఏ నేలలో వస్తాయి.. దిగుబడులకు తగిన విధంగా లాభాలు ఉంటాయా లేదా వైరస్ లు వంటివి సోకితే ఎలాంటి మందులు వాడాలి వంటి పూర్తి అవగాహనతో వ్యవసాయం చేయాలన్నారు. అధికారులు సిబ్బంది కూడా రైతులకు అందుబాటులో ఉండి తగిన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. అధికారులు స్పందించకపోతే.. స్థానిక నాయకుల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు 20వేలు ప్రభుత్వం ఇచ్చిందని.. విత్తనాలు, ఎరువులు వంటివి కూడా సబ్సిడీపై ఇస్తోందని ఎమ్మెల్యే సునీత వివరించారు...

# నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలమే పోలవరం ప్రాజెక్టు

-- నిర్వాసితులందరికీ న్యాయం చేస్తాం

-- పరిహార ప్యాకేజీ మూడో విడతలో నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును అందించిన సీఎం చంద్రబాబు





**(అంకుశం, అమరావతి, మార్చి 18):** నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలమే పోలవరం ప్రాజెక్టు నిర్మించేందుకు అవకాశం ఏర్పడిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పరిహార ప్యాకేజీ మూడో విడతలో నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కునుసీఎం చంద్రబాబు అందించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. నిర్వాసితులంతా సంతోషంగా ఉండాలన్న లక్ష్యంగా మేం పనిచేస్తున్నాం. పోలవరం ప్రాజెక్టులోని వివిధ ముంపు గ్రామాల నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేశాం. ప్రాజెక్టు నిర్వాసితులతో సమావేశానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రాజెక్టు నిర్వాసితులతో సమావేశంలో మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి, నదులు అనుసంధానం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనం కలుగుతుంది. గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోలేదు. వరద నీటిలో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారు. రంపచోడవరం నియోజకవర్గం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేశాం. ప్రాజెక్టు నిర్వాసితులు రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ ఇళ్లను, భూములను, త్యాగం చేశారు. ఈ ఉగాది పండుగను పురస్కరించుకుని నిర్వాసితుల ఖాతాల్లో రూ.226 కోట్లు జమ చేస్తున్నాం. వచ్చే ఉగాది తర్వాత రెండు నెలల్లోనే పోలవరం ప్రాజెక్టు పూర్తై మన అందరి కల సాకారం అవుతుంది. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రాం వాల్ దెబ్బతింది. నిపుణులతో అధ్యయనం చేయించి ఇప్పుడు మళ్లీ కొత్త డయాఫ్రాం వాల్ నిర్మాణం చేపడుతున్నాం. వారం రోజుల్లో డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి అవుతుంది. ప్రాజెక్టులో ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి. 21 నెలల్లో ప్రాజెక్టు పనులు వేగవంతం చేశాం. 2025 జనవరిలో సంక్రాంతి పండుగలో మొదటి విడతగా నిర్వాసితులకు రూ.800 కోట్లు ఇచ్చాం. దీపావళికి రెండో విడతగా రూ.916 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేశాం. ఇప్పుడు మూడో విడతగా ఉగాదిని పురస్కరించుకుని నిర్వాసితులకు రూ.226.6 కోట్లను చెల్లిస్తున్నాం. ఈ 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు మొత్తం రూ.1943.53 కోట్లను చెల్లించాం. ప్రాజెక్టు రెండు దశలుగా నిర్మితం అవుతోంది. తొలిదశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నారు. 75 నిర్వాసిత కాలనీల్లో ఇప్పటికే 26 పూర్తి అయ్యాయి. ఇంకా 49 కాలనీలు నిర్మాణంలో ఉన్నాయి. 2026 డిసెంబరు నాటికి వీటి నిర్మాణం పూర్తి అవుతుంది. ఇంకా రూ.3,500 కోట్ల మేర ఖర్చు చేయాల్సి ఉంది. ప్రతీ నిర్వాసితుడికి రూ.3.5 లక్షల మేర ఇంటి నిర్మాణం కోసం ఇస్తున్నాం. ఇంటి జాగా కోసం రూ.2 లక్షలకు పెంచాం. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నిబద్ధతో ఈ నిర్మాణాన్ని పూర్తి చేస్తోంది. గత పాలనలో తప్పులు జరిగాయి. లబ్దిదారులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళు_న్నాం. పారదర్శకంగా నిర్వాసితులకు చెల్లింపులు చేస్తున్నాం. నిర్వాసితులు దళారులను నమ్మి మోసపోవద్దు._ మూడోసారి గోదావరి పుష్కరాలు నిర్వహించే గౌరవం నాకు దక్కింది. ఈ పుష్కరాల నిర్వహణ కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేశాం. గత పాలకుల నిర్లక్ష్యంతో రూ.440 కోట్ల వ్యయం చేసి కట్టిన డయాఫ్రాం వాల్ కొట్టుకుపోయిందని సీఎం పేర్కొన్నారు.

# ఆర్డీటీ కోసం ఐక్య ఉద్యమాలు చేద్దాం

అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి




**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 18:** పేద ప్రజల అభివృద్ధికి సేవలు చేస్తున్న ఆర్డీటీ కోసం ఐక్య ఉద్యమాలు చేస్తామని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి పేర్కొన్నారు. బుధవారం ఫాదర్ విన్సెంట్ పెర్రర్ విగ్రహం దగ్గర సాకే హరి విలేకరులతో మాట్లాడారు. కరువు జిల్లాలు కల్ప వృక్షం లాంటి ఆర్డీటీని లేకుండా చేయాలనుకోవడం బాధాకరమన్నారు. విద్య వైద్యం ఉపాధి వ్యవసాయ క్రీడా రంగాల్లో ఈనలేని సేవలు చేసిన ఆర్డీటీని ప్రజలు మర్చిపోలేరన్నారు.కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధులు రాకుండా అడ్డుకోవడానికి వ్యతిరేకిస్తూ ఇప్పటికే పలు విధాలుగా ప్రజా ఉద్యమాలు చేపట్టామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నాయకులు ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ఏ పట్ల మాయ మాటలు చెప్పి తప్పించుకోవడం మంచిది కాదన్నారు. ప్రజా ఉద్యమాల తాకిడి తట్టుకోలేనప్పుడు మాత్రమే పార్లమెంటు,అసెంబ్లీలో ఆర్డీటీ ప్రస్తావన తేవడంలో అర్థం లేదన్నారు.పైగా కేంద్ర మంత్రులు రాష్ట్ర ముఖ్యమంత్రితో ఫోటోలు తీసుకొని ఆర్డీటీ పట్ల కపట ప్రేమ ప్రదర్శించడం భావ్యం కాదన్నారు. లక్షలాదిమంది పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ఆర్డీటీ ని కాపాడుకోవాలంటే రాజకీయ పార్టీలు,కుల,ప్రజా సంఘాలు,ప్రజాస్వామిక అభ్యుదయవాదులు,ఆర్డీటి అభిమానులు ఐక్య ఉద్యమాలు తప్పనిసరిగా చేయాలన్నారు.ఆర్డీటీ అఖిలపక్ష కమిటీ తీసుకునే ఉద్యమ కార్యాచరణలో ఆర్డీటీని సాధించుకునే వరకు పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు సుగామంచి శ్రీనివాసులు,శిరీషాల మల్లికార్జున,మారెన్న,మోహన్, జంపయ్య,సుధాకర్,బాబు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలకు ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యం.

- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.




పార్లమెంట్ హెల్త్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**అంకుశం న్యూస్ నంద్యాల మార్చి 18:** కేంద్ర ప్రభుత్వం ద్వారా భారతదేశ ప్రజలకు ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం పనిచేస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పార్లమెంట్ హెల్త్ స్టాండింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం న్యూ ఢిల్లీలో నిర్వహించిన హెల్త్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా ఆరోగ్య రంగ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధానాలపై విస్తృతంగా చర్చించడం జరిగిందని, ప్రజల ఆరోగ్య భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై సుదీర్ఘంగా చర్చించి, పార్లమెంట్ హెల్త్ స్టాండింగ్ కమిటీ సభ్యుల అభిప్రాయాలు పంచుకోవడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యునిగా తగ్గుపర్తి చందు ఎన్నిక




**అంకుశం న్యూస్ ఉరవకొండ :: మార్చి 18:** అనంతపురం జిల్లా ఉరవకొండ ప్రాంతానికి చెందిన ఏఐఎస్ఎఫ్ నాయకునికిరాష్ట్రస్థాయిలో పదవి దక్కిందినిన్నటి రోజున విశాఖపట్నంలో జరిగిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సమావేశాలలో అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన విద్యార్థి సంఘం నాయకులు తగ్గుపర్తి చందు ని రాష్ట్ర సమితి సభ్యునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తగ్గుపర్తి చందు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నా ఎన్నికకు సహకరించిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకత్వానికి, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయి స్వామి గారికి మరియు జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు శ్రీకారం చుడతామని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా మరియు కూటమి ప్రభుత్వం విద్యార్థులకు యువకులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని దశలవారీగా ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు.లి

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టులకు రూ.70 లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుపతి మార్చి 18:** టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు బుధవారం రూ.70 లక్షలు విరాళంగా అందింది. నెల్లూరు జిల్లాకు చెందిన శంకర్ ఎంటర్ ప్రైజెస్ అధినేత శ్రీ జయశేఖర్ రూ.10 లక్షలు, చిత్తూరుకు చెందిన బాలాజీ ప్యాకింగ్ ఇండస్ట్రీస్ శ్రీ రమేష్‌బాబు రూ.10 లక్షలు, వినాయక ఫౌల్ట్రీఫాం అధినేత శ్రీ రాధ శ్రీనివాసులు రూ.10 లక్షలు, చిత్తూరు జిల్లా కొటార్లపల్లికి చెందిన శ్రీ మంజునాథ్ రూ.10 లక్షలు, శ్రీవారి ఫౌల్ట్రీఫాం అధినేత శ్రీ హేమాద్రి రూ.10 లక్షలు, ఫౌల్ట్రీఫాం అధినేత శ్రీ రవికుమార్ రూ.10 లక్షలు, పలమనేరుకు చెందిన ఎస్ ఆర్ ఎస్ ఎంటర్ ప్రైజస్ అధినేత శ్రీ పురుషోత్తం రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు విరాళం డిడిలను తిరుపతిలోని ఈవో బంగ్లాలలో టీటీడీ ఈవో ఎం.రవిచంద్రకు అందజేశారు.

## కర్ణాటక మద్యం, నాటు సారా అక్రమంగా విక్రయిస్తేచట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు.. రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య.



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 18:** కర్ణాటక మద్యం, నాటు సారా అక్రమంగా విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు అని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం ఎక్సైజ్ దేశంలో తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కర్ణాటక మద్యం కానీ నాటు సారా కానీ విక్రయించరాదని తెలిపారు. ఈ తనిఖీ లో భాగంగా స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించారు. ఎక్సైజ్ ఏపీ సురక్ష యాప్ ద్వారా ప్రతి షాపులో ప్రతి బాటిల్ ను స్కాన్ చేసి అమ్మకాలు జరపాలి అని,అదేవిధంగా తరచుగా బెల్ట్ షాపులు పై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలి అని తెలిపారు. ఎక్సైజ్ నేరములు చేసే వ్యక్తులను, పాత నేరస్థులను బైండోవర్ కేసులు నమోదు చేయాలి అన్నారు. అదేవిధంగా ప్రతి షాప్ లో ఎమ్మార్పీ రేట్లను అమలు చెయ్యాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ సీఐ చంద్రమణి, సిబ్బంది పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ...



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 18:** ధర్మవరం పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు వంద మంది ముస్లింలకు రంజాన్ తోఫాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని ప్రముఖ లాయర్ మరియు ధర్మవరం బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ నూర్ మహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూర్ మహమ్మద్ మాట్లాడుతూ, ప్రతి రంజాన్ పండుగ సందర్భంగా తన వంతుగా ముస్లిం సోదరులకు సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా తోఫాలు పంపిణీ చేస్తానని ఆయన తెలిపారు.

## శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

**అంకుశం న్యూస్ తిరుమల మార్చి 18:** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా టిటిడి ఛైర్మన్బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు వి. వీరబ్రహ్మం, డా. ఎ. శరత్ భక్తులకు, ఉద్యోగులకు, అర్చకులకు, ప్రజలకు నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరాన్ని ఆనందంగా, భక్తి భావంతో జరుపుకోవాలని వారు కోరుకున్నారు. శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.